సాక్షి అన్నమయ్య జిల్లా

మంగళవారం । 4 । జూలై । 2023

I



విద్యార్థి మృతిపై వీడనున్న మిస్టరీ

భీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో చదువుతున్న సోహిత్ అనే విద్యార్థి మృతిపై మిస్టరీ వీడనుంది. వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి విచారణ చేపట్టారు. - IIలో



బైక్‌లు ఢీకొని యువకుడి మృతి

ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఓ యువకుడు దుర్మరణం పాలవగా, ఇదే ప్రమాదాన్ని తప్పించబోయి ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఆరుగురు గాయపడ్డారు. - IIలో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.920	రూ.1040
రెండోరకం	రూ.820	రూ.910



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 1127 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	350	443
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 740.04 కిలోలు

చేపల వేట నిషేధం

రాయచోటి : జిల్లాలోని సోమశిల వెనుకజలాలు, వెలిగల్లు రిజర్వాయర్లలో చేపల వేటపై రెండు నెలల పాటు నిషేధం విధించినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారిణి సుష్మిత సోమవారం ఒక ప్రకనలో తెలిపారు. నిబంధనలను అతిక్రమించి ఎవరైనా చేపలు పట్టినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమశిల వెనుకజలాలు, వెలిగల్లు రిజర్వాయర్, పరివాహక ప్రాంతాల్లో జులై 1 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు చేపల వేట నిషేధమన్నారు. .

వైభవం..పౌర్ణమి కల్యాణం



కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం 10 గంటలకు సీతాసమేతుడైన శ్రీ కోదండ రాముడి కల్యాణం వైభవంగా నిర్వహంచారు.ఈ సందర్భంగా సీతారాములకు పాలు,తేనె, నెయ్యి, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించారు.పట్టు వస్త్రాలతో అలంకరించారు.అనంతరం అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ వైభవంగా పౌర్ణమి కల్యాణం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో కల్యాణోత్సవానికి హాజరయ్యారు.

సురక్షతో అర్హులకు సంక్షేమ పథకాలు

కలెక్టర్ గిరీషా పీఎస్

రాయచోటి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమం, ప్రభుత్వ సేవలు అందాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జగనన్న సురక్ష విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సచివాలయ పరిధిలో ఇంటింటా సర్వే వందశాతం పూర్తి కావాలన్నారు. అనంతరం సర్వే ప్రగతిపై మండలాల వారిగా సమీక్షించారు.

జిల్లాలో ఈనెల 15వ తేదీలోగా యుద్ధ ప్రాతిపదికన వందశాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ జరగాలని, జీరో డ్రాపౌట్స్ ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గత విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి పదోతరగతి వరకు 2.56,000 మంది ఎన్‌రోల్ కాగా, ఈ ఏడాది జూన్ మాసం నాటికి 2,41000 మంది అయ్యారన్నారు. అంగన్‌వాడీ ప్లే స్కూల్ నుంచి ఒకటో తరగతిలోకి,



స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్

అలాగే 6,8,9వ తరగతుల్లో పూర్తిగా చేరేలా చర్యలు తీసుకోవాలని, జీరో డ్రాపౌట్స్ ఉండేలా చూడాలన్నారు.జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్‌ఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ–సీడీ సర్వే వంద శాతం పూర్తి కావాలి

ఎన్‌సీడీ–సీడీ సర్వేవంద శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ గిరీషా మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం మెడికల్ ఆఫీసర్లతో ఎన్‌సీడీ–సీడీ సర్వే, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అనిమిక్ టెస్టింగ్, డెంగీ, మలేరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోని సభ్యుల ఆరోగ్యస్థితి గతులు తెలుసుకొని ప్రతి ఒక్కరికీ ఒకహెల్త్ ఐడీని క్రియేట్ చేయాలని, ఇందుకు సంబంధించి జరుగుతున్న ఎన్‌సీడీ–సీడీ సర్వేను పకడ్బందీగా వందశాతం పూర్తి చేయాలన్నారు. ఇంటి వద్దకే వైద్య సేవలు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా డయాబెటీస్ హైపర్ టెన్షన్ రోగులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచే విధంగా స్పందన

రాయచోటి : ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచే విధంగా స్పందన, జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్‌ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ జయరాజ్‌లు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. స్పందన జగనన్నకు చెబుదాం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.

జిల్లాలో చేపట్టిన జగనన్న సురక్ష వలంటీర్ సర్వే వంద శాతం పూర్తి కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వీస్ టోకెన్ జెనరేట్ చేసినవి ఏ రోజుకారోజు అప్‌లోడ్ చేయాలన్నారు. అధికారులు సీరియస్ తీసుకొని బాధ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.







సూర్య, చంద్రప్రభ వాహనాలపై సౌమ్యనాథుడు

నందలూరు(రాజంపేట) : సౌమ్యనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఆలయ మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మేళతాళాలు, కోలాటాల మధ్య స్వామి ఊరేగింపు జరగింది. వాహనసేవలో ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచి భూమన శంకర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, వైఎస్సార్‌సీపీ నేతలు అరిగెల నాని, సోమిశెట్టి ప్రభాకర్, పెనుబాలనాగసుబ్బయ్య, కాకిచంద్ర, గుణయాదవ్, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాత్రి వాహనమండంపంలో చంద్రప్రభ వాహనంపై స్వామివారి కొలువుదీర్చారు.అర్చకులు సునీల్, సాయిలు ఉత్సవమూర్తికి పూజలు నిర్వహించారు.

నేడు సౌమ్యనాథుని కల్యాణం

బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణం జరగనుంది. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రభుత్వం తరపున ముత్యాలతలంబ్రాలను తీసుకురానున్నారు.కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎంఆర్‌కెఆర్ సంస్థ నేతృత్వంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేస్తున్నారు. ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, మేడా మధుసూదనరెడ్డి పర్యవేక్షణలో అన్నప్రసాదాలను పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు. టీటీడీ రూ.500 టికెట్ కలిగిన వారికి కల్యాణోత్సవం (ఆర్జితం)లో పాల్గొనే అవకాశం కల్పించారు.



సూర్యప్రభవాహనంపై ఊరేగుతున్న స్వామివారు



సిద్దవటం రేంజర్‌గా కళావతి



సిద్దవటం: సిద్దవటం మొదటి మహిళా రేంజర్‌గా బి.కళావతి సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. సిద్దవటం రేంజర్‌గా 5 సంవత్సరాల 6 నెలలు పని చేసిన ప్రసాద్ ఈ నెల 12వ తేదీన కడప రేంజర్‌గా బదిలీ అవడంతో డిప్యూటీ రేంజర్ ఓబులేస్ ఇన్‌చార్జి రేంజర్‌గా విధులు నిర్వహించారు. ఈయన స్థానంలో కడపలో 3 నెలల పాటు అసిస్టెంటు రేంజర్‌గా శిక్షణ పొందిన బి.కళావతి సిద్దవటం రేంజికి మొదటి మహిళా రేంజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017 బ్యాచ్‌లో తాను అనంతరం జిల్లాలో ఎస్‌ఐగా విధులు నిర్వహించానన్నారు. ఎస్‌ఐ ఉద్యోగానికి రాజీనామా చేసి అటవీశాఖ వారు నిర్వహించిన పోటీ పరీక్షలో రేంజర్‌గా ఎంపికై కడపలో శిక్షణ పొందానన్నారు. ఈమేరకు అధికారులు సిద్దవటం రేంజర్‌గా ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం బాధ్యతలు చేపట్టానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ఓబులేస్, ఎఫ్‌బీఓలు రాజశేఖర్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, విశ్వనాథ్, దీపిక, విశ్వనాథ్‌రెడ్డి, ఏబీఓలు, ప్రొటెక్షన్ వాచర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై వీడనున్న మిస్టరీ

- భీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఎస్పీ విచారణ
- సీసీ ఫుటేజీల పరిశీలన



వివరాలు నమోదు చేసుకుంటున్న ఎస్పీ అన్బురాజన్

ఖాజీపేట : మండలంలోని భీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న సోహిత్ అనే విద్యార్థి మృతి పెద్ద సంచలనంగా మారింది. అనేక అనుమానాలు వ్యక్తం కావడంతో జిల్లా ఎస్పీ అన్బురాజన్ సోమవారం స్వయంగా వచ్చి విచారణ చేపట్టారు. సమగ్రంగా దర్యాప్తు చేశారు. పలు అంశాలు వెల్లడయ్యాయి. విద్యార్థి మృతిపై మిస్టరీ వీడనుంది. నేడో, రేపో మీడియా ఎదుట వివరాలు వెల్లడించేందుకు ఎస్పీ రంగం సిద్ధం చేసుకున్నారు.

సిబ్బంది, విద్యార్థులను విచారణ

హాస్టల్ సిబ్బంది, విద్యార్థులను ఎస్పీ విచారణ చేశారు. చనిపోయిన రోజు, ముందు రోజు, మృతి చెందిన తరువాత ఏం జరిగింది అన్న దాని పై అడిగి తెలుసుకున్నారు. రూమ్ కేర్‌టేకర్, హాస్టల్ కేర్ టేకర్‌తో మాట్లాడారు. వెలుగు చూసిన విషయాలు ఇలా ఉన్నాయి. జూన్ 19న 6వ తరగతిలో విద్యార్థి జాయిన్ అయ్యాడు. హాస్టల్‌లో చేర్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల వరకు బాగా ఉన్న విద్యార్థి హోమ్‌సిక్‌కు గురైనట్లు గుర్తించారు. రోజూ తెల్లవారు జామున 5.30 గంటలకు విద్యార్థులను రూమ్‌కేర్ నిద్ర లేపుతారు.

హాస్టల్ పైకి వెళ్లి:

అయితే సోహిత్ 1వ తేది ఉదయం 5 గంటలకే నిద్ర లేచి హాస్టల్ పై అంతస్తుకు వెళ్లాడు. అక్కడి నుంచి గోడ పైకి ఎక్కేందుకు దగ్గరలో ఉన్న రాయి ఎత్తుకోసం ప్రయత్నించాడు. రాయి బరువుగా ఉండటంతో బాత్‌రూమ్ బకెట్ సాయం తీసుకుని.. బకెట్ పైకి ఎక్కి నాలుగు అంతస్తుల భవనం పైన ఉన్న గోడను ఎక్కాడు. అక్కడి నుంచి ఉదయం 5 గంటల 18 నిమిషాలకు దూకినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే మొదటి అంతస్తులో వైర్లు ఉండటం వల్ల పై నుంచి నేరుగా కింద పడకుండా.. విద్యుత్ వైర్లపై పడి తరువాత కింద పడ్డాడు. ఆ వైర్లకు విద్యుత్ సరఫరా లేదు. విద్యార్థి పైకి వెళ్లడం, కింద పడిన తరువాత దృశ్యాలు సీసీ ఫుటేజీలో నిక్షిప్తమై ఉన్నాయి. కింద పడ్డ అనంతరం విద్యార్థుల పక్కనే ఉన్న తాపలపై కూర్చున్నాడు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది చేరుకుని ఏమైందని విద్యార్థిని అడిగారు. కడుపు నొప్పిగా ఉందని చేతులు కడుపులో నొక్కుకుంటూ సమాధానం ఇచ్చాడు. వారి తల్లిదండ్రుల ఫోన్ నంబర్‌ను సిబ్బందికి చెప్పాడు. వెంటనే సమాచారం తల్లిదండ్రులకు అందించారు. వారు తమ బంధువులు వస్తారని సూ చించారు. 5.40కి అక్కడికి విద్యార్థి బంధువులు వచ్చి విద్యార్థిని చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్లారు. విద్యార్థి బంధువుల ఇంటికి వెళ్లిన తరువాత మృతి చెందాడు.

సీసీ ఫుటేజీల పరిశీలన

హాస్టల్‌లో ఉన్న అన్ని సీసీ ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులకు, బంధువులకు ఫుటేజీలను చూపించినట్లు తెలుస్తోంది. అలాగే రికార్డు అయిన అన్ని దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే క్లూస్ టీం పరిశీలన చేపట్టింది. విద్యార్థి మేడ పై నుంచి నిలబడ్డ స్థలం, గదిలోని లాకర్ ఇలా అన్ని చోట్ల వేలి ముద్రలను క్లూస్ టీం సేకరించింది.

సీతమ్మకు బంగారు హారం సమర్పణ



ఆలయ ఇన్‌స్పెక్టర్‌కు బంగారు హారం అందజేస్తున్న దృశ్యం

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో సోమవారం సీతారాములకు పౌర్ణమి కల్యాణం నిర్వహిస్తుండగా హైదరాబాద్‌కు చెందిన సి.ఎస్.ఎన్ మూర్తి అనే వ్యక్తి సతీసమేతంగా సీతమ్మ వారికి పాడవాటి బంగారు హారం సమర్పించినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు తెలిపారు. ఈ హారం విలువ 2 లక్షల 70 వేల 316 రూపాయలని, బరువు 39 గ్రాములని ఆయన పేర్కొన్నారు. ఈ హారాన్ని తనకు అందజేసినట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, కడప . డి.నెం.1/2277, 2వ అంతస్తు, రాజీవ్ పార్క్ రోడ్డు, ఏ.పి.హౌసింగ్ బోర్డు కాలనీ, కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వము, పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ప్రకటన నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు "శ్రీ ఆర్.లోకేష్" గారు అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, వలసపల్లి గ్రామంలో సర్వే నెం.559/బి నందు 4.850 హెక్టార్లలో 2,593 m3/Annum ల ఉత్పత్తి సామర్థ్యం గల కలర్ గ్రానైట్ మైను స్థాపన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీ చేయబడినది. సదరు ప్రపోనెంట్ ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు క్రింద తెలుపబడినవి.

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	శ్రీ ఆర్.లోకేష్, సర్వే నెం.559/బి, వలసపల్లి(గ్రామం), మదనపల్లి (మండలం), అన్నమయ్య జిల్లా ఫోన్: 9900036567
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వే నెం.559/బి, వలసపల్లి గ్రామం, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. మొత్తం లీజు ఏరియా విస్తీర్ణం 4.850 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు	శ్రీ. ఆర్.లోకేష్, డి.నెం.2-45, ముత్తిరేవుల (గ్రామం), పూతలపట్టు (మండలం) అన్నమయ్య జిల్లా ఫోన్: 9900036567
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	సుమారు రూ.95.04 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	కలర్ గ్రానైట్ మైనింగ్ కొరకు
6.ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్లు	మెస్సర్స్. వి.వి.ఎస్. టెక్నాలజీస్ ప్రై.లి., డి.నెం.3-4-97/301,రూం.నెం.305, రామాంతపూర్ లేక్ ఎదురుగా, యస్ బ్యాంక్ బిల్డింగ్, ఆరిడి ఆర్కేడ్, రామంతపూర్, ఉప్పల్, హైదరాబాద్-500013
7. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 04.08.2023 సమయం : ఉ.10.30గం॥లకు ప్రదేశం : " ప్రతిపాదిత మైను దగ్గర" సర్వేనెం.1289/11, కొత్తపల్లి గ్రామపంచాయతీ కుట్టమీతపల్లి, మదనపల్లి (గ్రామం & మండలం), అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచబడినది.
i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, రాయచోటి, అన్నమయ్య జిల్లా
ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్. జిల్లా .
iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయచోటి, అన్నమయ్య జిల్లా
iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, క్రిష్ణా నగర్, కర్నూలు.
vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.జిల్లా .
vii. తహశీల్దార్ వారి కార్యాలయము, మదనపల్లి మండలం,అన్నమయ్య జిల్లా
viii. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, మదనపల్లి గ్రామం, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా
ix. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, వలసపల్లి గ్రామం, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా

ప్రభావిత ప్రాంతాల ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోగా వ్రాతపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, కడప, వై.యస్.ఆర్. జిల్లా వారికి పంపవచ్చును. మరియు/లేదా పైన తెలిపిన తేదీన, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కడప
తేది :03.07.2023

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

ట్రాక్టర్ కింద పడి మహిళ దుర్మరణం

బి.కొత్తకోట : ట్రాక్టర్ పైనుంచి కింద పడి ఓ మహిళ దుర్మరణం చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని బండారువారిపల్లె పంచాయతీ పెద్దపల్లె వద్ద చోటుచేసుకుంది. ఎస్‌ఐ రామమోహన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బి.కొత్తకోట పీటీఎం రోడ్డులో ఉంటున్న లక్ష్మీదేవి(46), గుమ్మసముద్రం పంచాయతీ కొత్తపల్లెకు చెందిన డ్రైవర్ వెంకటరమణ తొమ్మిదేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకటరమణ ఎక్కడికి పనికి వెళ్తే అక్కడికి తోడుగా లక్ష్మీదేవి కూలీ పనులకు వెళ్తుండేది. ఆదివారం ఇద్దరూ కలిసి ములకలచెరువు మండలం పాత ములకలచెరువులో కట్టెలను తీసుకుని మదనపల్లెకు వెళ్లారు. ట్రాక్టర్‌పై కట్టెలు వేసుకోగా దానిపై లక్ష్మీదేవి కూర్చుంది. పాత ములకలచెరువు నుంచి మదనపల్లెకు వెళ్తుండగా మార్గంమధ్యలో ట్రాక్టర్ బ్రేక్ వేయడంతో పైన కూర్చున్న లక్ష్మీదేవి కిందపడగా ట్రాక్టర్ చక్రం ఆమె తలపైనుంచి వెళ్లింది. దీనితో తీవ్రంగా గాయపడిన ఆమె ఘటనా స్థలంలోనే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

బైక్‌లు ఢీకొని యువకుడి మృతి



శివకుమార్ మృతదేహం

మదనపల్లె : ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఓ యువకుడు దుర్మరణం పాలవగా, ఇదే ప్రమాదాన్ని తప్పించబోయి ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఆరుగురు గాయపడిన సంఘటన సోమవారం మదనపల్లె మండలంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు... నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె(గారబురుజు) గ్రామానికి చెందిన వీరప్ప కుమారుడు బి.శివకుమార్(32) వ్యక్తిగత పనిపై మదనపల్లె మండలంలోని సీటీఎంలో ఉన్న చిన్నాన్న ఇంటికి వెళ్లాడు. తిరిగి సాయంత్రం స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వెళుతుండగా గుడిసివారిపల్లె వద్ద ఎదురుగా వచ్చిన వచ్చిన మరో ద్విచక్రవాహనం వేగంగా ఢీకొని వెళ్లిపోయింది. ప్రమాదంలో అదుపుతప్పి కిందపడ్డ శివకుమార్ సంఘటన స్థలంలో మృతి చెందాడు. అయితే ద్విచక్రవాహననం వెనుకనే వస్తున్న ప్యాసింజర్ ఆటో ఈ ప్రమాదాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుపక్కనున్న చెట్ల పొదల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న తంబళ్లపల్లె మండలం పరసతోపునకు చెందిన స్పందనమ్మ, ఆదెమ్మ, చెట్లవారిపల్లెకు చెందిన నరసమ్మ, మల్లీశ్వరమ్మ, పార్వతమ్మ, వెంకటరత్నమ్మ గాయపడ్డారు. క్షతగాత్రులను, శివకుమార్ మృతదేహాన్ని స్థానికులు 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. వీరు నిమ్మనపల్లె మండలంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి బాడుగ ఆటోలో వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదానికి కారణమైన మరో ద్విచక్రవాహనంలోని వ్యక్తి తీవ్రంగా గాయపడగా ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి తాలూకా ఎస్.ఐ సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


ఆటోలు ఢీకొని..

రామాపురం : కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురం సమీపంలో సోమవారం ఆటోలు ఢీకొనడంతో సయ్యద్ జైనబ్‌బీ (58) మృతి చెందగా, మరో 8 మందికి తీవ్ర గాయాలైనట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గువ్వలచెరువుకు చెందిన షాబియన్, జయనాబి, రహమతున్, మున్ని, రమణ, సాంబశివయ్య, రామచంద్ర, చిన్నరెడ్డయ్యలు రామాపురానికి డ్వాక్రా, బ్యాంకు పనుల కోసం ఆటోలో రామాపురం బయలుదేరారు. మార్గంమధ్యలోని కొత్తరోడ్డు నారాయణపురం సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి మండల పోలీసులు చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సయ్యద్ జైనబ్‌బీ మృతి చెందింది. మిగిలిన 8 మంది చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు.

బంగారు గొలుసు అప్పగింత

మదనపల్లె సిటీ : బస్సులోని ప్రయాణికురాలు జారవిడుచుకున్న బంగారు హారంను సోమవారం స్థానిక వన్‌డిపోలో బాధితురాలికి అప్పగించారు. మదనపల్లె వన్‌డిపో నుంచి రాయచోటికి ఉదయం 9.45 గంటలకు బస్సు బయలుదేరింది. ఇదే బస్సులో వెళ్తున్న షేక్ నౌజియా అనే ప్రయాణికురాలు 50 గ్రాములు బంగారు హారంను జారవిడుచుకుంది. బంగారు హారంను గమనించిన కండక్టర్ జీవీ గోపాల్ తీసుకుని డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డికి అప్పగించారు. తగిన ఆధారాలు చూపించిన ప్రయాణికురాలు షేక్ నౌజియాకు అందజేశారు. కార్యక్రమంలో సీఐ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపాకలో వాహనసేవలు రద్దు



గుడిలో ఉత్సవమూర్తికి పూజలు చేస్తున్న దృశ్యం

రాజంపేట : తాళ్లపాకలో సోమవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించాల్సిన వాహనసేవలను రద్దు చేశారు. శ్రీ సిద్దేశ్వరుడు నందిపైన, శ్రీ చెన్నకేశవస్వామి గరుడవాహనంపై ఊరేగించాల్సి ఉంది. గ్రామంలో అంటు వచ్చినందు వల్ల వాహనాల ఊరేగింపులు రద్దు చేసుకున్నారు. కేవలం స్వామివారి గర్భాలయంలో హారతి ఇచ్చి, మళ్లీ ఉత్సవమూర్తులను లోపల పెట్టేశారు. ఈ సందర్భంగా టెంపుల్ ఇన్‌స్పెక్టరు బాలాజీ మాట్లాడుతూ గ్రామంలో ఒకరు మృతి చెందడం వల్ల వాహనసేవలను రద్దు చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడి కారు దగ్ధం

శ్రీనివాసపురం : కర్ణాటకలో కోలారు జిల్లా శ్రీనివాసపురం తాలూకాలోని రాయల్పాడు క్రాస్ వద్ద ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో అదుపు తప్పి బోల్తా పడిన కారులో మంటలు చెలరేగి పూర్తిగా కాలి పోయింది. మంటలు చెలరేగగానే కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు బయటకు రావడంతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. వైఎస్సార్ జిల్లా కడపకు చెందిన ఇంతియాజ్ అనే వ్యక్తి బెంగుళూరులో ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. సొంత కారులో కడపకు వెళుతున్న సమయంలో రాయల్పాడు క్రాస్ వద్ద అదుపు తప్పి మోరీ కిందకు ఫల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

సోలార్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

రామాపురం : బండపల్లె పంచాయతీ పొత్తుకూరుపల్లె సమీపంలోని సోలార్ ప్లాంట్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే రాయచోటి అగ్నిమాపక దళం వెళ్లి మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదంలో సుమారుగా రూ.5 లక్షలు వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా.

"సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002"లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసు

కాలం నం.1లో పేర్కొన్న పేరుగల దిగువ తెలిపిన వ్యక్తులు రుణగ్రహీతగా ఉన్నారు. తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు దిగువ కాలం నెం.2లో చూపబడినది. పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ వారిచే బకాయి ఉన్న మొత్తాలు తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున అవి కాలం నం. 3లో చూపబడినవి. ఫలితంగా RBI మార్గదర్శక సూత్రాల ప్రకారం NPA గా వర్గీకరించబడినవి. దిగువ వివరించబడిన రుణఖాతాలోని రుణగ్రహీతలకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు పంపగా అది అందచేయబడకుండానే వాపసు వచ్చినది. అందువలన ఈ ప్రకటన తేదీ నుండి **60 రోజులలోగా** కాలం నెం. 3లో వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న బకాయి ఉన్న చెల్లించవలసిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సంబంధిత రుణగ్రహీతను ఇందుమూలంగా కోరడమైనది. ఆ విధంగా చేయడంలో విఫలమైతే, అతని నుండి మొత్తాలు వసూలు చేసుకునేందుకు సంబంధిత రుణఖాతాలో దిగువ పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తిలపైన SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుట **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా** కు తప్పని సరికాగలదు.

రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత చిరునామాలు (1)	ఆస్తులు (2)	బకాయి ఉన్న చెల్లించవలసిన మొత్తాలు (రూ.) (3)
శ్రీమతి సయ్యద్ సాజీదా, భర్త సయ్యద్ షామీర్, 1) డి.నెం.3-316, యర్రయ్యగారిపల్లి కలకడ (మం॥-పోస్ట్), చిత్తూరు జిల్లా. సెల్ : 9441807218 2) డి.నెం.43/104-1, తొగట వీధి, టోన్ నగర్, రాయచోటి A/C No.s: 1) 31879335674 (H/L), 2) 39986222344 (H/L), 3) 31902205607 (Suraksha) సహ-రుణగ్రహీత : శ్రీ సయ్యద్ షామీర్, తండ్రి సయ్యద్ కరీం డి.నెం. 1-26, యర్రయ్యగారిపల్లి, చాలయ్యగారిపల్లె, కలకడ (మం॥ & పోస్ట్) చిత్తూరు జిల్లా. సెల్ నెం. 9703506046	వై.యస్.ఆర్. కడప ఆర్.డి. రాయచోటి యస్.ఆర్.డి. పరిధిలోని, రాయచోటి మున్సిపల్ ఏరియా, రాయచోటి గామ పొలం, సర్వే నెం. 772/1 వద్దగల ఎ.1.88 సెంట్లు, పైకి 80 చ.గజాలు లేదా 66.88 చ.మీ. ఆస్తి. ఈ ఆస్తి రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4304/2011, తేది : 11-04-2011 ప్రకారం సయ్యద్ సాజీదా భర్త సయ్యద్ షామీర్‌కు చెందిన ఆస్తి. కొలతలు : తూర్పు-పశ్చిమం : 12 అడుగులు లేదా 3.66 మీటర్లు; ఉత్తరం-దక్షిణం : 60 అడుగులు లేదా 18.29 మీటర్లు. సరిహద్దులు : తూర్పు : బిద్దల వీరయ్య ఇల్లు; పశ్చిమం : చెన్నూరు వెంకటరామయ్య మరియు ఇతరుల ఇల్లు; ఉత్తరం : సందు దారి; దక్షిణం : 15 అడుగుల వెడల్పు రోడ్డు. ఈ భూమి 43 బ్లాక్ రెసిడెన్షియల్ ఏరియా ఉంది.	1) 19-06-2023 నాటికి రూ. 2,17,617/- (రెండు లక్షల పదిహేడు వేల ఆరు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) 2) 19-06-2023 నాటికి రూ. 23,16,740/- (ఇరవై మూడు లక్షల పదహారు వేల ఏడువందల నలభై రూపాయలు మాత్రమే) 3) 19-06-2023 నాటికి రూ. 26,370/- (ఇరవై ఆరు వేల మూడు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) మరియు 20-06-2023 నుండి తదుపరి వడ్డీ NPA తేది : 05-05-2023

తేది : 19-06-2023
ప్రదేశం : రాయచోటి

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, రాయచోటి, అన్నమయ్య జిల్లా.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, కడప . డి.నెం.1/2277, 2వ అంతస్తు, రాజీవ్ పార్క్ రోడ్డు, ఏ.పి.హౌసింగ్ బోర్డు కాలనీ, కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వము, పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ప్రకటన నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు "మెస్సర్స్. రాయల్ మినరల్స్" వారు అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, బొమ్మవరం గ్రామంలో సర్వే నెం.1053/బి నందు 2.0 హెక్టార్లలో 69210 m3/Annum ల ఉత్పత్తి సామర్థ్యం గల రోడ్డు మెటల్ & బిల్డింగ్ స్టోను మైను స్థాపన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీ చేయబడినది. సదరు ప్రపోనెంట్ ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు క్రింద తెలుపబడినవి.

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్. రాయల్ మినరల్స్, సర్వే నెం.1053/బి బొమ్మవరం (గ్రామం), ఓబులవారిపల్లి (మండలం), అన్నమయ్య జిల్లా ఫోన్: 9949936934
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వే నెం.1053/బి, బొమ్మవరం గ్రామం, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. మొత్తం లీజు ఏరియా విస్తీర్ణం 2.0 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు	శ్రీ. జి.హరినాథరెడ్డి డి.నెం.2/235, కాపుపల్లి (గ్రామం), మంగంపేట (పోస్ట్) ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా ఫోన్: 9949936934
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.45.0 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	రోడ్డుమెటల్ & బిల్డింగ్ స్టోన్ మైనింగ్ కొరకు
6.ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్లు	మెస్సర్స్. ఎకోమెన్ ల్యాబొరేటరీస్ ప్రై.లి., డి.నెం.1/2277, 1వ అంతస్తు, ఏపిహెచ్‌బి కాలనీ, రాజీవ్ పార్క్ రోడ్డు, వైయస్ఆర్. కడప జిల్లా- 516001
7. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 05.08.2023 సమయం : ఉ.10.30గం॥లకు ప్రదేశం : " ప్రతిపాదిత మైను దగ్గర" బొమ్మవరం (గ్రామం), ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచబడినది.
i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, రాయచోటి, అన్నమయ్య జిల్లా
ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్. జిల్లా .
iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయచోటి, అన్నమయ్యజిల్లా
iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, క్రిష్ణా నగర్, కర్నూలు.
vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.జిల్లా .
vii. తహశీల్దార్ వారి కార్యాలయము, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా
viii. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, బొమ్మవరం గ్రామం, ఓబులవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లా

ప్రభావిత ప్రాంతాల ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోగా వ్రాతపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, కడప, వై.యస్.ఆర్. జిల్లా వారికి పంపవచ్చును. మరియు/లేదా పైన తెలిపిన తేదీన, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కడప
తేది :03.07.2023

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, కడప . డి.నెం.1/2277, 2వ అంతస్తు, రాజీవ్ పార్క్ రోడ్డు, ఏ.పి.హౌసింగ్ బోర్డు కాలనీ, కడప, వై.యస్.ఆర్. జిల్లా- 516003, ఈమెయిల్: rokdp-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

భారత ప్రభుత్వము, పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ప్రకటన నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 మరియు తదుపరి సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు "మెస్సర్స్ ఎస్ఆర్ఎం ఎక్స్‌పోర్ట్స్" వారు అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, మదనపల్లి గ్రామంలో సర్వే నెం.867(2.053 హెక్టార్లు) మరియు వలసపల్లి గ్రామంలో సర్వే నెం.559(1.843 హెక్టార్లు) నందు 3.896 హెక్టార్లలో 6,937 m3/Annum ల ఉత్పత్తి సామర్థ్యం గల కలర్ గ్రానైట్ మైను స్థాపన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీ చేయబడినది. సదరు ప్రపోనెంట్ ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు క్రింద తెలుపబడినవి.

1. కంపెనీ పేరు, టెలిఫోన్ నెం. మరియు చిరునామా	మెస్సర్స్. ఎస్ఆర్ఎం ఎక్స్‌పోర్ట్స్, సర్వే నెం.867(2.053 హెక్టార్లు) మదనపల్లి (గ్రామం), & సర్వే నెం.559 (1.843హెక్టార్లు), వలసపల్లి (గ్రామం, మదనపల్లి(మండలం), అన్నమయ్య జిల్లా ఫోన్: 9490620900
2. ప్రతిపాదిత ప్రాజెక్టు ప్రదేశం & భూమి విస్తీర్ణం	సర్వే నెం.867(2.053హెక్టార్లు) మదనపల్లి(గ్రామం) & సర్వే నెం.559 (1.843హెక్టార్లు),వలసపల్లి (గ్రామం, మదనపల్లి(మండలం), అన్నమయ్య జిల్లా మొత్తం లీజు ఏరియా విస్తీర్ణం 3.896 హెక్టార్లు
3. సంప్రదించవలసిన అధికారి పేరు, చిరునామా మరియు ఫోన్ నెంబరు	శ్రీ. ఎస్.అరుణ్ కుమార్, తండ్రి సెట్టి, డి.నెం.30/74, మేల్ వీధి, కరుమాందురల్ చిన్నకాల్రయన్ హిల్స్, వద్దక్కునాడు, సేలం, తమిళనాడు రాష్ట్రం. సెల్:9490620900
4. ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.44.0 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాలు	కలర్ గ్రానైట్ మైనింగ్ కొరకు
6.ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్లు	మెస్సర్స్. ఎస్.వి.ఎన్విరో ల్యాబ్స్ & కన్సల్టెంట్స్, హెచ్.ఓ. బ్లాక్ -బి, బి-1, ఐడీఏ, ఆటోనగర్-12, విశాఖపట్నం.
7. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 04.08.2023 సమయం : మ.12.30గం॥లకు ప్రదేశం : " ప్రతిపాదిత మైను దగ్గర" సర్వే నెం.1289/11, కొత్తపల్లి గ్రామ పంచాయతీ, కుట్టమీతపల్లి, మదనపల్లి గ్రామం & మండలం, అన్నమయ్య జిల్లా

8. ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA/EMP రిపోర్టు ప్రజల సౌకర్యార్థం ఈ క్రింద కార్యాలయములలో లభ్యపరచబడినది.
i. జిల్లా కలెక్టరు & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, రాయచోటి, అన్నమయ్య జిల్లా
ii. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, కడప, వై.యస్.ఆర్. జిల్లా .
iii. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, రాయచోటి, అన్నమయ్య జిల్లా
iv. MoEF & CC, GoI వారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (ఐఆర్ఓ), పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
v. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, క్షేత్రీయ కార్యాలయము, క్రిష్ణా నగర్, కర్నూలు.
vi. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్.జిల్లా .
vii. తహశీల్దార్ వారి కార్యాలయము, మదనపల్లి మండలం,అన్నమయ్య జిల్లా
viii. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, మదనపల్లి గ్రామం, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా
ix. పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ కార్యాలయం, వలసపల్లి గ్రామం, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా

ప్రభావిత ప్రాంతాల ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఏవైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోగా వ్రాతపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, కడప, వై.యస్.ఆర్. జిల్లా వారికి పంపవచ్చును. మరియు/లేదా పైన తెలిపిన తేదీన, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కడప
తేది :03.07.2023

సం/- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కడప, వై.యస్.ఆర్. జిల్లా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th పాస్/ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశము గల నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులందు అడ్మిషన్లు జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు. 9347762224. [T-4403]

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1466]

SERVICE

ASTROLOGY

■ South Indian Famous astrology స్త్రీ॥, పురుషులకు ఎటువంటి సమస్యలు ఉన్న 2 గంటల్లో పరిహారం. స్త్రీ/పురుష వశీకరణ స్పెషలిస్ట్. సంప్ర॥ 7670844984. [W.785670]

WANTED

■ ఈశ పల్లవి చిట్స్ ప్రై॥లి॥ కడప బ్రాంచు నందు పనిచేయుటకు 20- 30 సం॥ల మధ్య గల యువకులు కావలెను. సంప్ర : 8328545439, 9182101170. [C-1216562]

■ Wanted Teachers to Teach higher Class Physics and Telugu Qualification: MA and B.Sc B.Ed., or M.Sc., B.Ed.,. Cont: 7842252415. [C-1191658]

■ దాసరి బ్రదర్స్ కన్సల్టెన్సీ ఏజెన్సీ ఆఫీస్ స్టాఫ్ వర్కర్స్ స్టేట్ వైడ్ కావలెను. వేతనం జాబ్‌ను బట్టి కావల్సినవారు సంప్రదించగలరు: సెల్: 7780207908. [C-1161134]

■ WANTED Sales Boys in Shop (Locals Only), Inter Pass or Fail, Salary: 11,000/-, MADHUVAN BABY & GIFT STORE, NGO Colony, KADAPA. 9985809008. [C-1216564]

■ కడప జిల్లా /అన్నమయ్య జిల్లాలో ఇసుక పాయింట్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను చదవు ఇంటర్మీడియట్ డిగ్రీ ఆకర్షణమైనా జీతం Contact Number 8121451893, సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి యూనిఫామ్ కీ అమౌంట్ కట్టవలెను. [C-1216565]

■ WANTED TEACHERS English Subject 7th to 8th Class Chemistry Subject 8th to 10th class & P E T Teacher (With good English communication skills) any qualified candidates Walk in the direct Interview, Contact: 7396879051, 9502485242. [C-1161135]

■ కడపలో Job (ఆఫీస్/Fied) జిల్లా అంతటా Field Job శాలరీ= 10K & 20K & 25K+. (Sim+ Dish+Cloth).4 వీలర్/ రూం వున్నవారు సంప్ర: 9390900977. [T-4414]

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221332]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవ డానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. ఫోన్ : 8919613984. [HA-366]

■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రూ లోడింగ్ full సర్వీసెస్, Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18 to 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645 [B-1193456]

■ VISA Consultation overseas Blue & White Colour Jobs. All Profiles Lucrative. Salary High Pay. Interview 3rd to 5th July Hyd & 8 to 11 July Vizag. Ph: 9717618737 [HA-3070]

■ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డు వ్రాయుటకు స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్ : 70756 56208 [V-6179]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705944423
9705907418
9010223797
9010072409

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED TEACHERS
To Teach 1 to 7th Class
Subjects: All Subjects
Salary with
Food and Accommodation
LITTLE FLOWERS E/M HIGH SCHOOL
Gurram Konda, Chittoor Dist.